కోడ్ ముగియగానే ఎత్తిపోతలు షురూ

- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

రామగుండం: పార్లమెంట్ ఎన్నికల కోడ్ ముగియగానే బ్రాహ్మణపల్లి ఎత్తిపోతలు ప్రారంభిస్తానని, కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ఠాకూర్ కోరారు. అంతర్గాం మండలం ఎగ్లాస్పూర్, సోమనపల్లి, ఆకెనపల్లి, బ్రాహ్మణపల్లి, పొట్యాల, విసంపేట, మద్దిర్యాల, సోమనపల్లిలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ, నాయకులు పెంద్రు హన్మాన్‌రెడ్డి, పెండ్యాల మహేశ్, ఉరిమెట్ల రాజలింగం తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం

పాలకుర్తి: కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం జరుగుతుందని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణతో కలిసి జయ్యారంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శ్రీపాద ఎల్లంపల్లి నుంచి పాలకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్, పత్తిపాక రిజర్వాయర్, కుక్కలగూడూరు బండలవాగు చెరువు అభివృద్ధికి రూ.350కోట్లతో ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. చిన్నతరహా పరిశ్రమ స్థాపించి స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామని అన్నారు. ఎంపీ అభ్యర్థి వంశీకృష్ణ, ఎంపీటీసీ గంగాధర రమేశ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్ పాల్గొన్నారు.



గోదావరిఖని: బైక్ ర్యాలీలో ఎంపీ అభ్యర్థి వంశీ, ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్

కాంగ్రెస్ అభ్యర్థి బైక్ ర్యాలీ

గోదావరిఖని: కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీకృష్ణను గెలిపించాలని కోరుతూ ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో నగరంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. వంశీకృష్ణతోపాటు ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ హాజరయ్యారు. ఐఎన్‌టీయూసీ నాయకులు మహంకాళి స్వామి, పెద్దెల్లి ప్రకాశ్, జనగామ శ్రీనివాస్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

కాంగ్రెస్‌లో చేరిక



పార్టీ కండువా కప్పుతున్న విప్ లక్ష్మణ్‌కుమార్

ధర్మారం: మండలంలోని నర్సింహులపల్లి, ఎర్రగుంటపల్లి గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు ఆదివారం ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. నర్సింహులపల్లికి చెందిన బీఆర్‌ఎస్ మండల యువత కార్యదర్శి లైసెట్టి సంతోష్, గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు ఆకుల స్వామి, బీసీ సెల్ అధ్యక్షుడు పోలం ప్రసాద్ ఎర్రగుంటపల్లికి బీఆర్‌ఎస్ సోషల్ మీడియా ప్రతినిధి పోతరాజుల సుమన్ కాంగ్రెస్‌లో చేరారు. లక్ష్మణ్‌కుమార్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, నాయకులు దేవి జనార్దన్, కొత్త నర్సింహం, కాడే సూర్యనారాయణ, లావుడ్య రూప్లానాయక్ చింతల జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో చేరిక

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జడల సురేందర్‌తో పాటు పలువురు నాయకులు బీఆర్‌ఎస్‌ను వీడి ఎమ్మెల్యే విజయరమణారావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పెద్దపల్లిలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో పార్టీలోకి ఆహ్వానించారు. సురేందర్‌తో పాటు నాయకులు జయప్రకాశ్, ఆనంద్, శ్రీకాంత్, సంతోష్, రవి, అన్వర్ పార్టీలో చేరారు. జెడ్పీటీసీ రామ్మూర్తి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజయ్య, నాయకులు ఉప్పురాజు కౌన్సిలర్లు ఉన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీలోని శ్రీవాణి విద్యానికేతన్ పాఠశాలలో 10వ తరగతి చదువుకున్న 2001–02 బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మణ్ కుమార్‌తో పాటు వారికి చదువు చెప్పిన చిన్ననాటి గురువులను సన్మానించారు. ఉపాధ్యాయులు మల్లేశ్, రేణుక, తిరుపతి, బి.శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు సౌజన్య, రాజ్‌కుమార్, శ్రీనివాస్, రామకృష్ణ, అనిల్, వనిత, రజిత పాల్గొన్నారు.

వాకర్ సభ్యునికి ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న మాజీ జెడ్పీపీసీ రమేశ్

సుల్తానాబాద్: పట్టణంలోని సోడాల శ్రీనివాస్ తండ్రి గుండె శస్త్ర చికిత్స కోసం ఆర్థికసాయం అందజేశారు. నిరుపేద కుటుంబం కావడంతో ఆయనను ఆదుకోవాలని వాకర్ అసోసియేషన్ సభ్యులు ముందుకు వచ్చారు. తమవంతు సాయం ఉండాలని రూ.26,600 నగదును ఆదివారం అందజేశారు. మాజీ జెడ్పీటీసీ రమేశ్, ఎలిగేటి రమేశ్, చొప్పరి సుమన్, కొమురవెల్లి భాస్కర్, చిలగాని ప్రవీణ్, ఆవుల శివ, కామని విజయ్ కుమార్, నవీన్, టీకే శ్రీనివాస్, అంతటి సంతోష్‌గౌడ్, మంద శ్రీనివాస్, బూరుగు సంతోష్, మాదరబోయిన ప్రసాద్ పాల్గొన్నారు.

మహిళలను ప్రోత్సహిస్తున్న బీజేపీ



మాట్లాడుతున్న శిల్పారెడ్డి

గోదావరిఖని: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మహిళలు అన్నిరంగాల్లో రాణించేలా ప్రోత్సహిస్తోందని మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి అన్నారు. బీజేపీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్‌ను గెలిపించాలని కోరారు. స్థానిక మార్కండేయకాలనీలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం జరిగిన పార్లమెంట్‌స్థాయి మహిళాశక్తి సమ్మేళనంలో శిల్పారెడ్డి మాట్లాడారు. బీజేపీని గెలిపిస్తేనే మరిన్ని సంక్షేమ పథకాలు అమలవుతాయన్నారు. ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించిందని అన్నారు. పార్టీ ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్, మహిళా మోర్చా ప్రభారీ నళిని, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సునీల్‌రెడ్డి, నాయకులు సోమారపు లావణ్య, విజయభవాని, కందుల సంధ్యారాణి, బల్మూరి వనిత పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే దళితులకు మేలు

పెద్దపల్లిరూరల్: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే దళితులకు మేలు జరిగిందని పెద్దపల్లి, చెన్నూరు ఎమ్మెల్యేలు విజయరమణారావు, వివేక్ వెంకటస్వామి అన్నారు. పెద్దపల్లిలో ఆదివారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. నాయకులు మేడిపాపయ్య, కోంఢ్ర శంకర్, పెర్క నవీన్, ఈర్ల స్వరూప, బొంకూరి నర్సయ్య ఉన్నారు.



సుల్తానాబాద్: ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

సుల్తానాబాద్: పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపు ఖాయమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. ఆదివారం పట్టణంలోని 8వ వార్డు(మార్కండేయ కాలనీ, అశోక్‌నగర్) ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మిరాజమల్లు, నాయకులు అంతటి అన్నయ్యగౌడ్, అబ్బయ్యగౌడ్, కౌన్సిలర్ చింతల సునీతరాజు, దున్నపోతుల రాజయ్య, సాయిరి మహేందర్, సింగిల్‌విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కుమార్ కిషోర్, పల్లె సురేశ్, అమిరిశెట్టి తిరుపతి, ఆసిఫ్ పాల్గొన్నారు.

ఎలిగేడు: మండలంలోని నర్సాపూర్ గ్రామంలో ఆదివారం ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. పల్లెర్ల వెంకటేశ్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కమాన్‌పూర్: కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వైనాల రాజు ఆధ్వర్యంలో ఆదివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. శంకర్, అనవేన లచ్చన్న, బండి మల్లేశ్, కొలిపాక మొండన్న, కామెర నరేశ్, చిగురు రవీందర్, బుర్ర సత్యం పాల్గొన్నారు.

ధర్మారం: మండల కేంద్రంలో ఇంటింటా కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాయకులు జంగ మహేందర్‌యాదవ్, కాడే సూర్యనారాయణ, పాలకుర్తి రాజేశంగౌడ్, తోడేటి రాజలింగయ్య, ఈదుల శ్రీనివాస్, తిరుపతి, కాంపెల్లి రాజేశం పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీలో సీఎస్ఐ చర్చిలోని క్రైస్తవులను కాలనీ కాంగ్రెస్ నాయకులు ఆదివారం కలుసుకొని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వెంకట్రావుపల్లి మాజీ సర్పంచ్ చాట్ల సదానందం, జక్కుల దామోదర్‌రావు, యాదగిరి తిరుపతి, చర్చి కమిటీ సభ్యులు పూర్ణకర్, అబ్రహం పాల్గొన్నారు.

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు మద్దతుగా ఆదివారం విజ్ఞన్నయువసేన ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. వ్యవస్థాపక అధ్యక్షుడు అల్లం వినోద్‌రెడ్డి, నాయకులు శంషేర్ బేగ్, మెహరాజ్, జహీద్‌అలీ, రాజు, ప్రణీత్, అతిక్, షకీల్, వసీం ఉన్నారు.

ఓదెల: మండలంలోని కనగర్తి, పొత్కపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు ఎన్నికల ప్రచారం చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి, పొత్కపల్లి సింగిల్‌విండో చైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పుప్పాల శంకర్, నాయకులు కోట రామకృష్ణారెడ్డి, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ: యైటింక్లయిన్‌కాలనీలోని తెలంగాణ చౌరస్తా, షాపింగ్ కాంప్లెక్స్, 17వ డివిజన్ ఏరియాలలో కాలనీ కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ కాలనీ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేశ్, కార్పొరేటర్ శంకర్ నాయక్, సాగంటి శంకర్, కిషన్ నాయక్, జక్కుల దామోదర్ రావు, సంపత్‌రెడ్డి, రాములు, రాజేశం, తిరుపతి, రాజు, అనిత, కుమార్, రమేశ్, అప్సర్ పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని మార్చేందుకే 400సీట్లు కావాలా?

పెద్దపల్లిరూరల్: కేంద్రంలో పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీజేపీ.. 400 సీట్లు కావాలంటూ ఎన్నికల బరిలోకి దిగింది భారత రాజ్యాంగాన్ని మార్చాలన్న దురాలోచనతోనేనని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి రొయ్యలపల్లి మల్లేశ్‌తో కలిసి ఆదివారం ఆయన జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ మోదీ సర్కారు ప్రైవేటీకరిస్తోందన్నారు. బీజేపీకి మళ్లీ అధికారం అప్పగిస్తే పేద, మధ్యతరగతి వర్గాలకు ఇబ్బందులు తప్పవని అన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరలు తగ్గినా పెట్రో ధరలు మాత్రం తగ్గించడం లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ అరాచక, అవినీతి పాలన సాగించిందని దుయ్యబట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టు నాణ్యతలోపంతో కూలిందని ఆరోపించారు. అన్నివర్గాల సంక్షేమం, దేశాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను ఆశీర్వదించాలని ఆయన కోరారు. నాయకులు బి.సురేశ్‌గౌడ్, రామ్మూర్తి, రమేశ్‌గౌడ్, మల్లయ్య, సుభాష్‌రావు, సంపత్, విజేందర్‌రెడ్డి, నెత్తెట్ల కొమురయ్య, స్వరూప, కొమురయ్య, అక్బర్‌అలీ, జగదీశ్, కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆరెపల్లి మోహన్, తదితరులు

గులాబీ జెండా ఎగురవేయాలి



మాట్లాడుతున్న పుట్ట మధు

మంథని: పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి గడ్డపై గులాబీ జెండా ఎగురడమే లక్ష్యంగా ప్రతీకార్యకర్త పనిచేయాలని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధు కోరారు. ఆదివారం పట్టణంలోని తన నివాసంలో నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమీక్ష నిర్వహించారు. పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. గత పదేళ్లలో బీఆర్‌ఎస్ పాలన, పనితీరు, సంక్షేమ పథకాల అమలును ప్రజలకు వివరిస్తూ కొప్పుల ఈశ్వర్‌కు ఓటు వేసి గెలిపించేలా కృషి చేయాలన్నారు.

ఎంపీ ఎన్నికల్లో బీజేపీ గెలుపునకు కృషి చేయాలి



మాట్లాడుతున్న చందుపట్ల సునీల్‌రెడ్డి

రామగిరి: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ గెలుపునకు సమష్టిగా కృషి చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునీల్ రెడ్డి కోరారు. సెంటనరీకాలనీలో మండల అధ్యక్షుడు ముల్మూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం శక్తి కేంద్రం అధ్యక్షుడు, బూత్ అధ్యక్షుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రధాని మోదీ పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, ఆ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. 7న మంథనిలో నిర్వహించనున్న సభకు రాజస్థాన్ సీఎం భజన్‌లాల్ శర్మ హాజరుకానున్నారని, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సత్యప్రకాశ్, పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్, అసెంబ్లీ కన్వీనర్ నాంపెల్లి రమేశ్, మండల ఇన్‌చార్జి చిలువేరి సతీశ్, నాయకులు దొంతుల సురేశ్, తొట్ల రాజు, కొండు లక్ష్మణ్, మెరుగు శ్రీకాంత్, ధీరజ్, రాజు, క్రాంతి పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ఘనంగా కారల్‌మార్క్స్ జయంతి

గోదావరిఖని: కారల్ మార్క్స్ జయంతి, అరుణోదయ రామారావు వర్ధంతిని ఆదివారం స్థానిక యూనియన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నేతల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. నాయకులు గుజ్జుల సత్యనారాయణరెడ్డి, తోకల రమేశ్, గుమ్మడి వెంకన్న, గూడూరి వైకుంఠం, అడెపు శంకర్, కలువల రాయమల్లు పాల్గొన్నారు.

7న బీజేపీ బహిరంగసభ

మంథని: పట్టణంలోని గ్యాస్ గోదాం ఎదుట ఈనెల 7వ తేదీన బీజేపీ ఎన్నికల బహిరంగ సభ నిర్వహిస్తుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి తెలిపారు. రాజస్థాన్ సీఎం భజన్‌లాల్‌శర్మ సభకు ముఖ్య అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు. అలాగే సోమవారం పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసే బహిరంగ సభకు పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా హాజరవుతారని పేర్కొన్నారు.

దళితబంధు డబ్బులు విడుదల చేయాలి

ముత్తారం: నియోజకవర్గంలోని 1100 దళిత కుటుంబాల సంక్షేమం కోసం గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు విడుదలకు బ్యాంకులో అన్ని డాక్యుమెంట్లు సమర్పించినా అసెంబ్లీ ఎన్నికల కోడ్‌తో నిలిచిన దళితబంధు డబ్బులు విడుదల చేయాలని దళితబంధు సాధన సమితి మంథని డివిజన్ కమిటీ అధ్యక్షుడు ఊట్ల శ్రీనివాస్ కోరారు. ఆదివారం ముత్తారం ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. కమిటీ డివిజన్ ఉపాధ్యక్షుడు స్వామి, కోశాధికారి శంకర్, ముత్తారం మండల అధ్యక్షుడు మధూకర్, తిరుపతి, రాజేశ్, లింగయ్య, మోహన్ ఉన్నారు.

మహాసభ విజయవంతం చేయండి

గోదావరిఖనిటౌన్: హలో ఆటో ఛలో గోదావరిఖని పేరుతో ఎన్‌టీపీసీ ఆర్‌ఆర్ గార్డెన్‌లో 7న నిర్వహించనున్న ఆటో కార్మికుల హక్కుల సాధన మహాసభను విజయవతం చేయాలని ఆటో కార్మికుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్ ఆటో కార్మికులకు పిలుపునిచ్చారు. ఆదివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని గాంధీ మార్కెట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాతంగి శివరాజ్, జిల్లా ఇన్‌చార్జి కాజీపేట రాజయ్య, నాయకులు అంబాల శంకర్, గోసిక చందర్, సతీశ్, తల్లాడి లక్ష్మణ్, స్వామి, తేజ, రవి, ఎస్‌కే యూసూబ్, ప్రభాకర్, రమేశ్, సత్యం, రవిశంకర్, రాజయ్య, చంద్రయ్య, ఓదెలు, నాగరాజు, సంతోష్ పాల్గొన్నారు.

నిత్యావసరాలు పంపిణీ

యైటింక్లయిన్‌కాలనీ: సదాశయ ఫౌండేషన్, సాయి భక్తులు సంయుక్తంగా యైటింక్లయిన్‌కాలనీ, కేకే నగర్, కమాన్‌పూర్, సంతోష్ నగర్ ఏరియాల్లోని నిరుపేద కుటుంబాలకు నిత్యావసరాలు అందజేశారు. సాన రామకృష్ణారెడ్డి, చందు, లింగమూర్తి, సాయి, చారి, శంకరయ్య, సీతారాం, లక్ష్మీనారాయణ, రాజు పాల్గొన్నారు.

కూచిపూడి నృత్య శిక్షణ కేంద్రం ప్రారంభం

సుల్తానాబాద్: పట్టణంలో వేసవి సెలవులను పురస్కరించుకుని నటరాజ క్లాసికల్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో చిన్నారులకు కూచిపూడి నృత్యంపై శిక్షణ తరగతులను ఆదివారం నిర్వాహకులు లెక్కల సంతోష్, పడాల రాజ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శిక్షకులు నాగమణి, శ్రీదేవి చిన్నారులకు కూచిపూడి నృత్యంపై మెలకువలు నేర్పించారు. ఆలయ పూజారి శ్రావణ్‌కుమార్, పాలాస ప్రదీప్‌కుమార్, కుర్న శ్రీధర్, బండారి కమలాకర్, గోపు సంజీవ్, పడాల స్వప్న పాల్గొన్నారు.

అందరూ ఓటు వేయాలి

కమాన్‌పూర్: తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆదివారం గుండారంలో ఓటుహక్కు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. అర్హులందరూ ఓటు వేయాలని కోరారు.

ఎమ్మెల్యే బలపరిచిన అభ్యర్థికే మా మద్దతు

రామగుండం: పార్లమెంట్ ఎన్నికల్లో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ఠాకూర్ బలపరిచిన అభ్యర్థికే మా సంపూర్ణ మద్దతు ఉంటుందని ఒడ్డెర సంఘం ప్రతినిధులు స్పష్టం చేశారు. బీసీ కాలనీలో ఒడ్డెర ప్రముఖులు ఆదివారం సమావేశం నిర్వహించారు. ఒడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు కొమ్ము రాజుల శ్రీనివాస్, ప్రతినిధులు లక్ష్మణ్, మల్లయ్య, లక్ష్మణ్, నర్సయ్య, నర్సయ్య పాల్గొన్నారు.

ఎన్‌డీఏ కూటమిని ఓడించాలి

రామగుండం: పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి అభ్యర్థులను ఓడించాలని కోరారు. ఆదివారం అంతర్గాం మండల పరిధిలోని పెద్దంపేటలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. పార్టీ సీనియర్ జిల్లా నాయకుడు ఐ.కృష్ణ, జిల్లా నాయకుడు చంద్రయ్య, మండల కార్యదర్శి మల్లేశ్, లింగమూర్తి, తిరుపతి, సతీశ్, బాబు ఉన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

ఓదెల: మండలంలోని కొలనూర్ ప్రభుత్వ హైస్కూల్లో 2000–01లో పదో తరగతి చదివిన విద్యార్థులు 23 ఏళ్లకు కలుసుకొని పూర్వ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. అప్పటి టీచర్లు స్వర్ణలత, పుష్పలత, దేవేందర్, మైసయ్య, రమేశ్, విజయ్‌ను సన్మానించారు. పూర్వ విద్యార్థులు రఘువీర్‌రెడ్డి, భాస్కర్ రెడ్డి, రాంరాజు, ఐలయ్య, శ్రీధర్, లక్ష్మి, శ్రీలత, అనిత, సునీత పాల్గొన్నారు.

వ్యాపారులకు ఇబ్బంది రాకుండా చూస్తాం

ధర్మారం: వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూస్తామని, కాంగ్రెస్ ఎంపీగా గడ్డం వంశీకృష్ణను అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ కోరారు. ధర్మారంలోని గౌతమిబుద్ధ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం వ్యాపారులతో ఆత్మీయ సమ్మేళనం పార్టీ మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి లక్ష్మణ్‌కుమార్ హాజరై మాట్లాడారు. నాలుగు నెలల సమయంలోనే పదిసార్లు సీఎంను కలిసి నియోజకవర్గ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. ఎంపీగా వంశీకృష్ణను గెలిపిస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడ్య రూప్లానాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొత్త నర్సింహం, మాజీ వైస్ చైర్మన్ కాడే సూర్యనారాయణ, పాలకుర్తి రాజేశంగౌడ్, నాయకులు దేవి జనార్దన్, బొల్లి స్వామి, సోగాల తిరుపతి, చింతల జగన్మోహన్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, కోమటిరెడ్డి దేవెందర్ రెడ్డి, ఓద్నాల శంకరయ్య, ఎండీ హఫీజ్, ఎండీ బాబా పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లక్ష్మణ్‌కుమార్

క్యాన్సర్ బాధితుడికి హెల్పింగ్ హ్యాండ్స్ చేయూత



నగదు అందజేస్తున్న ఎస్సై చంద్రశేఖర్

కమాన్‌పూర్: మండల కేంద్రానికి చెందిన తోటపల్లి భూమయ్యకు మండల కేంద్రానికి చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ టీం సభ్యులు సోషల్ మీడియాతో సేకరించిన రూ.1,06,800 ఆదివారం ఎస్సై మామిడాల చంద్రశేఖర్ చేతుల మీదుగా భూమయ్యకు అందజేశారు. భూమయ్య కొన్ని నెలల నుంచి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు. వైద్యం కోసం హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీశ్ కలిసి విన్నవించారు. వారు సోషల్ మీడియ ద్వారా సేకరించిన డబ్బులను భూమయ్య చికిత్స కోసం అందజేశారు. కార్యక్రమంలో మేడగోని విజయ్, జాకీర్, సరిత, గీసగోని శ్రీనివాస్, జబ్బార్ ఖాన్, రెడ్డి చైతన్య, ఇనగంటి రోహిత్, చెన్నూరి అభిలాష్, మల్యాల రమేశ్, బుర్ర శ్రీనివాస్, కలువల రాకేశ్, బొంగోని శ్రీనివాస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

కొప్పుల ఈశ్వర్ గెలుపునకు కృషి చేయాలి

సుల్తానాబాద్‌రూరల్: పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపునకు బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి కోరారు. సుల్తానాబాద్ మండలం ఐతరాజుపల్లి, దుబ్బపల్లి, భూపతిపూర్ గ్రామాల్లోని ముఖ్యకార్యకర్తల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఎంపీపీ బాలాజీరావు, సింగిల్‌విండో చైర్మన్ సందీప్‌రావు, మాజీ ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ భూమేశ్, నాయకులు తాళ్లపల్లి మనోజ్‌గౌడ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

కాంగ్రెస్ నాయకులకు గుణపాఠం చెప్పాలి

ఎలిగేడు: కాంగ్రెస్ నాయకులు ఆరు గ్యారంటీల పేరు చెప్పి అధికారంలోకి వచ్చారని, వాటి అమలులో ప్రజలను మోసం చేశారని, పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి కోరారు. ఆదివారం మండలంలోని లోకపేట, రాములపల్లి, ముప్పిరితోట, ర్యాకల్‌దేవుపల్లి గ్రామాల్లో హమాలీ కార్మికులను కలిసి ప్రచారం చేశారు. ఎన్నికల్లో కారుగుర్తుపై ఓటు వేసి కొప్పుల ఈశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ తానిపర్తి మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కే ఓటు వేయండి

పెద్దపల్లిరూరల్: మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలన అస్తవ్యస్తంగా మారిందని పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు ఓటు వేసి గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి కోరారు. పెద్దపల్లి మండలం అప్పన్నపేట, బొంపల్లి, తుర్కలమద్దికుంట గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు మర్కు లక్ష్మణ్, నాయకులు కొమురేశ్, చీకటి పోచాలు ఉన్నారు.

యాజమాన్యం ప్రకటించిన షిఫ్ట్ వేళలు మార్చాలి

రామగిరి: వేసవికాలం దృష్ట్యా కార్మికులకు సింగరేణి యాజమాన్యం ప్రకటించిన షిఫ్ట్ వేళలు మార్చాలని ఐఎన్‌టీయూసీ ఆర్జీ–3 డివిజన్ వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం సెంటనరీకాలనీ శ్రీపాదభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యాజమాన్యం ప్రకటించిన షిఫ్ట్ వేళలు సరిగా లేవని, ఎండ తీవ్రంగా ఉందని, డంపర్లలో ఏసీలు సరిగా పనిచేయడం లేదన్నారు. వర్క్‌షాపులో యంత్రాల మీద పనిచేసే పరిస్థితి లేదని, రెస్ట్ షెల్టర్‌లో ఉండేలా లేదన్నారు. యాజమాన్యం ప్రకటించిన విధంగా కాకుండా ఉదయం షిఫ్ట్ ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, రెండో షిఫ్ట్ సాయంత్రం 4గంటల నుంచి 11 గంటల వరకు ఉండాలని కోరారు. రేపు యాజమాన్యంతో చర్చిస్తానమని, కార్మికులందరూ గమనించాలన్నారు. కార్మికుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తామని, స్పందించని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సెంట్రల్ నాయకులు గడ్డం తిరుపతి, బ్రాంచ్ సెక్రటరీ ఎన్.శ్రీనివాస్‌రావు, పిట్ సెక్రటరీలు వెంకటస్వామి, ఆర్.మనోహర్, కె.నరసింహచారి, కార్యదర్శి డి.మంగయ్య, ఏపీఏ అసిస్టెంట్ పిట్ సెక్రటరీ సర్వ నాయక్, నాయకులు మహమ్మద్ రఫీ, సీ.హెచ్.శ్రీనివాస్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కోట రవీందర్‌రెడ్డి

బొడ్రాయి మారుకొలుపు



రామగుండం: లింగాపూర్‌లో పోచమ్మ, శ్రీలక్ష్మి, మహాలక్ష్మి, బొడ్రాయి మారుకొలుపు కార్యక్రమం ఆదివారం వైభవంగా నిర్వహించారు. గ్రామస్తులు భారీసంఖ్యలో పాల్గొన్నారు.

మల్లన్నకు పట్నాలు



పట్నం మొక్కులు చెల్లిస్తున్న భక్తులు

ఓదెల: ఓదెల మల్లికార్జునస్వామి సన్నిధిలో ఆదివారం భక్తుల రద్దీ పెరిగింది. వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్దసంఖ్యలో తరివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. పట్నాలు వేసి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు బోనాలతో నైవేద్యం సమర్పించారు.